# మిథునరాశి

మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 1, 2, 3, 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈ రాశివారికి గురుడు జూలై 13 వరకు 2 ఇంట రజితమూర్తి, తదుపరి 3 ఇంట సువర్ణమూర్తి, శని సంవత్సరము అంతయు 6 ఇంట రజితమూర్తి, రాహువు జనవరి 29 వరకు 4 వ స్థానములో తామ్రమూర్తి, తదుపరి సంవత్సరాంతము వరకు 3 ఇంట లోహమూర్తి, కేతువు జనవరి 29 వరకు 10 వ స్థానములో తామ్రమూర్తి , తదుపరి 9 ఇంట లోహమూర్తులుగా సంచరింతురు.

ఈసంవత్సరము ఈ రాశివారికి శని బలము చాలా యోగదాయకముగా ఉన్నది. శుభ కార్యములు సకాలములో నిర్వహించగలుగుతారు అన్ని వ్యవహారములలో తగిన పురోగతి సాధిస్తారు. గృహ నిర్మాణము, స్థిరాస్తి మొదలగు కార్యములు నిరాటంకముగా సాగుతాయి. సంవత్సర ప్రారంభమున తలపెట్టిన కార్యములు ఏంతో వేగముగా ముందుకు సాగుతాయి. వ్యక్తిగతంగాను, కుటుంబ పరముగాను కీర్తి ప్రతిష్టలు పొందుతారు. అనుకున్న సమయమునకు ధనము చేతికందును. నూతనముగా ప్రారంభించే పనులు సత్వరమే పూర్తి అగును. జూలై నెల తరువాత ఆరోగ్య విషయములో కొంత జాగ్రత్త అవసరము మరియు బంధు మిత్రాదులతో అనవసర కలహములు యేర్పడును. కాని మీ బుద్ధి కుశలతో వాటిని అధిగమిస్తారు.

క్రితము నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమవును. తీర్థ యాత్రలు, విదేశీయానములు అనుకూలించును. మరల జనవరి నుండి కొంత మెలకువగా ఉండుట మంచిది. కొంత ధనవ్యయము, మానసిక అలసట, శారీరకముగా అసౌఖ్యము, భయాందోళనలు కలుగును. విద్యార్థులు చక్కటి శ్రమ తో ముందుకు సాగుతారు, లాయర్లు, విద్యాశాఖ ఉద్యోగులు, తిల, తైల, యంత్ర వ్యారులకు కలసివచ్చే కాలము, రాజకీయ నాయకులకు సంఘములో గౌరవము, మత్స్య, కోళ్ళ పరిశ్రమల వారికి లోహ వ్యాపారులకు వ్యవహార, వ్యాపార జయము కలుగును.

ఈ రాశివారు ప్రతినిత్యము దత్తాత్రేయ స్తోత్రములు, ఈశ్వరారాధన గురు, శుక్ర వార నియమములు పాటించాలి. రావి చెట్టుకు ప్రదక్షిణములు చేయుట, శనగలు, మినుములు దానము చేయుట మంచిది. స్త్రీలు లలితా, దుర్గ స్తోత్రములు పారాయణము చేయుట మంచిది.

www.sakalapoojalu.com